తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
బుధవారం
22.01.2025 | పేజీలు : 08
Follow :

# స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తాం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులచే 24న ఘనంగా ప్రారంభిస్తాం: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి) :**స్మార్ట్ సిటీ లో అభివృద్ధి చేసిన ప్రాజెక్టులను ప్రజలకు 24 న అందుబాటులోకి తెస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్, కమిషనర్ చాహేత్ బాజ్ పాయ్ నగరంలో పర్యటించారు. స్మార్ట్ సిటీ లో అభివృద్ధి చేసి ప్రారంభానికి సిద్ధం చేసిన ప్రాజెక్టులను సందర్శించి ప్రారంభోత్సవాల ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహేత్ బాజ్ పాయ్ తో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలోని స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ మొదటగా సందర్శించి పనులను పరిశీలించారు. అనంతరం అహ్లాదకరమైన వాతావరణం తో సుంధరీకరించిన మల్టిపర్పస్ పార్క్ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు హౌజింగ్ బోర్డు రిజర్వాయర్ సందర్శించి 24/7 వాటర్ సప్లై పాయిలెట్ ప్రాజెక్టు పనులను తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి స్మార్ట్ ఈ క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులను కలిసి విద్యాభ్యస వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన నేపథ్యంలో సభ స్థలాన్ని పరిశీలించి డంపు యార్డును పరిశీలించి ప్రారంభోత్సవా ఏర్పాట్లు, సభ ఏర్పాట్ల పై అధికారులకు తగిన సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్ రూపొందించి ప్రారంభోత్సవాలు విజయవంతం అయ్యేలా చర్యలు తీస్కోవాలని అధికారులను బండి సంజయ్ కుమార్ ఆదేశించారు. ఈ సంధర్బంగా నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పాలకవర్గం ఈ నెల చివరి మాసంతో ముగుస్తున్న నేపథ్యంలో స్మార్ట్ సిటీ లో మా పాలకవర్గం

మిగతా 2లో..

# అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) :ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్దతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు.చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు.2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేం దుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే

మిగతా 2లో..

# మండల కేంద్రంలో గ్రామసభ రసాభాస



**కోనరావుపేట(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వచ్చాయని ప్రజల ఆందోళన గ్రామ సభలో అధికారులను ప్రజలు ప్రశ్నించగా అధికార పార్టీ నాయకులువారిని అడ్డుకున్నారు. సభలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పూర్తిగా పరిశీలించిన తర్వాత ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు ప్రజలకు హామీ ఇవ్వడంతో సభ యధావిధిగా జరిగింది



# అందరికి సమానంగా ప్రభుత్వ ఫలాలు

**కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలోని 2వ,వార్డులో రామేశ్వర్ పల్లి లో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.మంగళవారం కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్ పల్లి 2వ, వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన, రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. కార్యక్రమంలోని,పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా ఆదికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు దీమాగ ఉంటుందని, అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు దిగులు చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్,సుతారి రవి. స్పెషల్ ఆఫీసర్,వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు,

# మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**వేములవాడ, జనవరి 21 (జనం సాక్షి):**
వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర 2 వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత విదేశీ సిగరెట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,బీడీ పరిశ్రమను కుంటు పడేసారని, ఆకు,తంబాకు మీద,బీడీ కట్టల మీద జి ఎస్టి వేసి బీడీ పరిశ్రమను కోలుకోకుండా చేశారనీ అన్నారు.గత బి అర్ ఎస్ ప్రభుత్వం వేములవాడ కమాన్ వద్ద బీడీ కార్మికుల కోసం హాస్పిటల్ కట్టి స్కూల్ గా మార్చారని,తంగళ్లపల్లి లో బీడీ కార్మికులకు హాస్పిటల్ నిర్మిస్తామని శంకుస్థాపన చేసారు కాని నిర్మాణం చేయలేదని,తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు అనారోగ్యాల దృశ్యా తక్షణమే హాస్పిటల్ నిర్మించాలని కార్మికులకు ఈ పి ఎఫ్ ఓ ద్వారా కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,బీడీ సంగం జిల్లా అధ్యక్షురాలు కె.వి.అనసూర్య,ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్ల దేవరాజు, గాజులపోశెట్టి ,గంగవ్వ,పుష్పలత,రస్మిక,సుల్తానా, రైసా,సుల్తానా, సోఫియా తదితర బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ

**- తాసిల్దార్ సురేష్**



ముస్తాబాద్ (జనంసాక్షి):అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని,కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియ అని, వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని తాసిల్దార్ ఆర్ సురేష్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం మండలంలో గ్రామ, వార్డ్ సభలకు మంగళవారం నుండి శుక్రవారం వరకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాలు, మంగళవారం పథకాల కోసం సభలు నిర్వహించగా, నిర్వహించిన గ్రామ సభలను పరిశీలించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం మండలంలో ఆయా గ్రామాలు, అర్హుల గుర్తింపు సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. మండల ప్రత్యేక అధికారి కేలత. మండల అభివృద్ధి అధికారి బీరయ్య, పంచాయతీ కార్యదర్శులు బాలకిషన్, నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఉచీడి బాల్ రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బడి బయట పిల్లల సర్వే



నిజాంసాగర్ (జనంసాక్షి):మండలం లో జరుగుతున్నటువంటి బడి బయట పిల్లల సర్వేను మంగళవారం నాడు మండల విద్యాధికారి వై తిరుపతిరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రతి సంవత్సరం నిర్వహించే బడి బయట పిల్లల గుర్తింపులో భాగంగా మండలంలో ఈనెల 11 వ తారీకు నుండి బడి బయట పిల్లల గుర్తింపు చేయడం జరుగుతుందన్నారు.

మిగతా 2లో..



## నియామకం

**కోనరావుపేట(జనంసాక్షి):**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జాతీయ బిసి యువజన సంఘం గవ్వల భరత్ కుమార్ సమక్షంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన అబ్బసాని సందీప్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి యువజన సంఘం జాతీయ కార్యదర్శి అమరగొండ అజయ్ గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ గారు మరియు యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దండు వినోద్ గారు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందత



వీణవంక (జనంసాక్షి): వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి చెందిన ఏరుకొండ సదయ్య సగర గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని కరీంనగర్ జిల్లా సగర సంగం కార్యవర్గ సభ్యులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజుకు ఫోన్ ద్వారా ఇట్టి విషయం తెలియజేయగా తక్షణమే స్పందించిన సమ్మన్న తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి మంగళవారం మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర,శ్రీరాములపేట గ్రామ అధ్యక్షుడు దేవునూరి రాజేందర్ సగర, రాజు,మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా,సభ్యులు గంధం లక్ష్మణ్,వేణు,తోపాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి ఉత్సవ విగ్రహాలు అందజేత



వీణవంక (జనంసాక్షి):వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాంజనేయ దేవాలయంలో ప్రతి ఏటా శ్రీరామనవమికి కళ్యాణ మహోత్సవం జరుపుటకు గాను శ్రీరాముడు,సీత, లక్ష్మణ,ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కళ్లెపు వీరారెడ్డి- కాంతమ్మ దంపతులు వారి కుమారుడు కోడలు కళ్లెపు సంపత్ రెడ్డి-స్వర్ణలత ఆంధ్రజ్యోతి దినపత్రిక కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి కు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఆంధ్ర జ్యోతి దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ సంపత్ రెడ్డి మాట్లాడుతు భగవంతుడు మాకు ఈ అవకాశాన్ని కల్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ ప్రతి ఒక్కరూ వారీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచులు మేకల శ్రీనివాస్ రెడ్డి,మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,గుమ్మడి సంపత్,కాంగ్రెస్ పార్టీ మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్,గంధం సుమన్,బండారి అనిల్ తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు బంగారు పతకాలు

**నాసో ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన**
**9 మంది గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు**
**అభినందన కార్యక్రమంలో పాల్గొన్న**
**గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్**




పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) : ఇటీవల నిర్వహించిన నాసో ఒలింపియాడ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థులు కర్ర రుహిక, అల్లెంకి మహాలక్ష్మి, నూర్ ఫాతిమా, ఎన్. హరిణి, ఎన్. శ్రీహిత (7వ తరగతి), ఎ. సాత్విక్ తేజ, ఎం. మన్విత్, ఎ. హవిష్ జై (6 వ తరగతి) మరియు కె. వర్షిక (3 వ తరగతి) లు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు పొందినట్లు మరియు ఎస్. అక్షయ, కె. శివ స్వరూప్ (5 వ తరగతి), ఎస్. యశస్వి (7 వ తరగతి) లు ప్రశంసా పత్రాలు పొంది లెవల్ - 2 కి ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో రాయబోయే వివిధ పోటీ పరీక్షల పట్ల పిల్లల్లో ఇప్పటినుండే అవగాహన కల్పించి, వారికి పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి వారు బాగా రాణించేలా ప్రోత్సహించాలనే ఆలోచనతో పాఠశాల నుండి వివిధ ఒలింపియాడ్ పరీక్షలు రాయిస్తున్నట్లు తెలిపారు. మా కృషికి, ప్రోత్సాహానికి మా విద్యార్థులు సాధిస్తున్న ఈ పతకాలే నిదర్శనం అని అన్నారు. అనంతరం ఆయన లెవల్ -2 కి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అభినందించి, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశోరం ఫ్యాక్టరీ కార్మికులకురోడ్డు భద్రతు ట్రాఫిక్ అవగాహన సదస్సు

- స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్



పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఆవరణ లో మంగళవారం ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క ఎంప్లాయి విధిగా ఇంటి నుండి బయటకు వెళ్తున్నారంటే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని డ్యూటీ సమయం కంటే ముందుగానే బయలుదేరాలని, తొందరపాటు తో అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి స్వీయ రక్షణ ముఖ్యం అని కావున ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అదేవిధంగా తమ వెహికల్ కి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు మరియు అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు. ఫోర్ వీల్ వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలి. మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి,సెక్యూరిటీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సును విజయవంతం చేయాలి

**రామంచ భరత్ రాష్ట్ర కోఆర్డినేటర్**

పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) : ఈ నెల 22న బుధవారం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వహణ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్, కరీంనగర్ జిల్లా ఇంఛార్జి రామంచ భరత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 22 న ఉదయం 10:00 గంటలకు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. లక్ష డప్పులతో నిర్వహించే సన్నాహక సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రుద్రారం రాంచందర్, నాయకులు మంథని చందు, ఆంబాల రాజేందర్, మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, పులిపాక బానేశ్, కాదాసి చంద్రమౌళి, ఎర్రోళ్ల ఆదిత్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



**ఐటిఐ కళాశాలకు విశాఖ**
**ట్రస్ట్ కాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

## కుర్చీలు వితరణ చేసిన ఎంపి వంశీకృష్ణ

పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కాలేజ్ లో కాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐటీఐ కాలేజ్ కి 150 కుర్చీలు వితరణ చేసిన పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ.విద్యార్థులకు విశాఖ ట్రస్ట్,కాక ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోరకు ఎలాంటి సహాయం అయిన చేస్తాం అన్నారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి పోజిషన్ కు రావలనిర్ నేను బ్యాటరీ సహాయం తో నడిచే టూ వీలర్ ను తయారు చేశాను అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యత కలిగి ఉండాలన్నారు.



## అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు

అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు: కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ద్రపత్రాలను కలెక్టరేట్లోని (ఐ.డి.ఓ. సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బడి బయట పిల్లల సర్వే

ఇప్పటివరకు మండలంలోని రెండు కాంప్లెక్స్ పరిధిలో 21 మంది బడి బయట విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఆయన సూచించారు. 10వ తరగతి కానీ ఇంటర్మీడియట్ గాని ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చంపేట్ కాంప్లెక్స్ సి ఆర్ పి బి. శ్రీధర్ కుమార్ మంగళూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం

పెద్దపల్లి జిల్లా సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవతిరుపతి



పెద్దపల్లి,జనవరి 21(జనంసాక్షి) : పెద్దపల్లి మండలంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తురకల మద్దికుంట గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాధి యొక్క లక్షణాలను వ్యాధి తీవ్రత ముందుగా వచ్చే లక్షణాలను వివరించినారు. దగ్గు ఆకలి లేకపోవడం,రాత్రి సమయంలో వచ్చే జ్వరం, బరువు తగ్గడం, తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఇది అంటువ్యాధి కావడం వల్ల ఒకరి నుండి మరొకరికి సోకే ప్రమాదం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు బలమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు అనంతరం వ్యాధి ఉన్నట్లయితే అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. హెచ్.పి.సుస్మిత జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, మరియు ఉపాధ్యా బృందం,ఆశ అరుణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

## డీటీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తోట




**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)** ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారం రోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో పాల్గొని ప్రజలకు ట్రాఫిక్స్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు నియమాలు పాటించాలని, గమ్యస్థానాలకు క్షేమంగా చేరాలని కోరారు. అతివేగం ప్రమాదాలకు కారణమని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని అన్నారు. అంతకుముందు మున్నూరు కాపు సంఘంలో బిచ్కుంద వలయాధికారి నరేష్ మరియు ఏఎంవీఐ కవిత కలిసి జిల్లా డీటీవో శ్రీనివాస్ రెడ్డికు పూలబొకేతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీటీవో శ్రీనివాస్ రెడ్డి, ఏఎంవీఐ కవిత, వలయాధికారి జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్, విద్యార్థులు మరియు ఆర్టీవో సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

- జాబితాలో పేర్లు లేని వారు గ్రామసభ, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి
- వేపల సింగారం ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్‌నగర్ రూరల్ (జనంసాక్షి):** పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో ఆర్డీఓ శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామసభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు.

**రైతు భరోసా :** వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12వేల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపలసింగారం గ్రామంలో సాగు చేయని భూములని 15.12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని, అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు. గ్రామ సభలో ప్రకటించిన సాగు చేయని భూముల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా :** ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రెండు విడతలుగా 12వేలు ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదై ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామంలో 93 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు సంబంధించిన ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

**నూతన రేషన్ కార్డులు :** రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా, ప్రజాపాలనలో చేసిన దరఖాస్తులు, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి దరఖాస్తులు 648 వచ్చాయని అన్నారు. కొత్త రేషన్ కార్డులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, తదుపరి అర్హులైన లబ్ధిదారులను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు :** ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభలో దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని, ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 దరఖాస్తులతో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 దరఖాస్తులతో మరో జాబితా తయారు చేయటం జరిగిందని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని, తదుపరి జనవరి 26 నుండి ఇల్లులేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోయినా, ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన, గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి జనవరి 26 నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 136 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని జనవరి 26 నుండి గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జిపి ప్రత్యేక అధికారి మౌనిక, ఏపిఓ శైలజ, సివిల్ సప్లై డిటి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పలు గ్రామాలలో కొనసాగిన గ్రామసభ



**పెద్ద కొడప్గల్ జనవరి 21 (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, కాటేపల్లి తండా, బేగంపూర్, తో పాటు పలు గ్రామాలలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వే వివరాలను సభ ముఖంగా చదివి వినిపించారు. అర్హత కలిగి ఉండి పేర్లు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి, కాటేపల్లి గ్రామ ప్రత్యేక అధికారి కిషన్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ బాలాజీ, రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ నాగమణి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సాయిబాబా, కానిస్టేబుల్ సాయిశివ, పంచాయతీ కార్యదర్శులు, ఆశలు, గ్రామస్తులు ఉన్నారు.

## ఏఓను సన్మానించిన నాయకులు



**పెద్ద కొడప్గల్ జనవరి 21 (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. రైతు భరోసా సర్వే విజయవంతం చేసినందుకు, సాగు భూములన్నింటికీ ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తున్నందుకు శాలువాతో సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్, మాజీ సర్పంచ్ విఠల్, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, నాయకులు చాంద్ పాషా, శంకర్, మోగుల గౌడ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**పెద్ద కొడప్గల్ జనవరి 21 (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం కాస్లాబాద్ సలీం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సలీం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, గ్రామ ప్రముఖులు మల్లప్ప పటేల్, మొగుల గౌడ్, ఉపాధ్యాయ బృందం, నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

## వెంకంపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ



**నాగిరెడ్డిపేట్,జనవరి 21 (జనంసాక్షి) :** మండలంలోని వెంకంపల్లి గ్రామంలో మొదటి ప్రజాపాలన గ్రామసభ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26న ప్రారంభించబోయే హామీల్లో రేషన్ కార్డు,రైతు భరోసా,మరియు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై గ్రామస్తులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,అగ్రికల్చర్ ఏవో సాయి కిరణ్,డిప్యూటీ తసల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ సుభకర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ పాల్గొన్నారు.



## 8వ వార్డులో ప్రజాపాలన వార్డు సభ

**ఆర్మూర్, జనవరి 21 (జనంసాక్షి) :** వార్డులోనున్న అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని కౌన్సిలర్ సంగీత రవి గౌడ్ అన్నారు.ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి లోని 8వ వార్డులో కౌన్సిలర్ సంగీత రవి గౌడ్ అధ్యక్షతన మంగళవారం ప్రజా పాలన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జాబితా వచ్చిందన్నారు. ఈ జాబితాలో ఉన్న అర్హులకు రేషన్ కార్డులు వస్తాయన్నారు. కార్డులు రానివారు సభలోనున్న కౌంటర్ వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి వార్డులవారీగా సభలను ఏర్పాటు చేసి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ పథకాలు వస్తాయన్నారు. జాబితాలో పేర్లు లేని వారు కౌంటర్ల వద్దకు వెళ్లి అధికారులకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సభలో మున్సిపల్ జేఏవో విజయ్, సీనియర్ అకౌంటెంట్ రాందాస్, వ్యవసాయ శాఖ ఏఈవో గంగాజల, మున్సిపల్ సిబ్బంది నాగరాజు, మహిపాల్ పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో ఆర్మూర్ శ్రీ చైతన్య విధ్యార్థుల ప్రభంజనం



**ఆర్మూర్, జనవరి 21 (జనంసాక్షి):** జాతీయ స్థాయిలో జరిగే క్యాట్ ( నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) ఒలింపియాడ్ ఎగ్జామ్ లో ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విధ్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ముత్తు నందిపాటి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాట్ ఎగ్జామ్ అనేది రెండు దశలో జరుగుతుంది అని,మొదటి దశలో క్వాలిఫై అయినవారు రెండవ దశకి అర్హులని, రెండవ దశలో జరిగిన ఎగ్జామ్ లో ఆర్మూర్ శ్రీ చైతన్య పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న శ్రీహస్, మాన్య రెడ్డి,వస్తల, 7వ తరగతిలో చదువుతున్న మాన్విలు వెయ్యి రూపాయల నగదు బహుమతి తో పాటు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్ ని సాధించారు. వివిధ తరగతులలో చదువుతున్న 12 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు,13 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ నీ సాధించారు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఒలింపియాడ్ ఎగ్జామ్ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్దులను, ఉపాధ్యాయులను,శ్రీ చైతన్య యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ముత్తు,డీన్ రాకేష్, సి ఇన్చార్జి రాజేశ్వర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అమలు

### మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్




**ఆర్మూర్, జనవరి 21 ( జనం సాక్షి):** వార్డుల వారీగా అర్హులైన ప్రతి లబ్ధిదారుకు పథకాలు అమలు జరగడమే సభ ముఖ్య ఉద్దేశమని మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 23 వ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సభను ఏర్పాటు చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందని వారి దరఖాస్తులను ఆయ వార్డు అధికారులు స్వీకరించారు. రేషన్ కార్డు లేని లబ్ధిదారులను గుర్తిస్తూ, కొత్త రేషన్ కార్డులను అమలు చేస్తామని, మీసేవ కేంద్రం ద్వారా రేషన్ కార్డులో అదనంగా కుటుంబ సభ్యుల జాబితాను కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. ఈనెల 20 నుండి 24 వరకు 36 వార్డులలో వార్డు సభలు కొనసాగుతాయని అన్నారు.వార్డు అధికారులు ప్రజలకు అంకితభావం పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, అర్హులైన లబ్ధిదారులకు, కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అమలు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గజానన్, వార్డు అధికారులు, కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించండి : టీజీబీ మేనేజర్ ప్రవీణ్



**నాగిరెడ్డిపేట, జనవరి 21 (జనంసాక్షి) :** మండలంలోని అచ్చాయపల్ల గ్రామంలో (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) స్వచ్ఛంద సంస్థ, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం నగదు రహిత లావాదేవీలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం %ూూ% స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దర్మరెడ్డి మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలందరూ నగదు రహిత లావాదేవీల వైపు వెళ్లాలని లిక్విడిటీని తగ్గించి ఆన్లైన్ ద్వారా డబ్బులను పంపడం నేర్చుకోవాలి వీటితోపాటు 10 రూపాయల చిక్కలు 20 రూపాయల చిక్కలు అందరూ వాడాలి అవి చెల్లుబాటులో ఉన్నాయనితెలిపారు,ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపే సమయంలో జాగ్రత్తలు వహించాలని, ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత, ప్రజలందరూ సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన , మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని, ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని,బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుండి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని,వీటి ద్వారా మన కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు,వీటితోపాటు మనకు ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలన్నరు,ప్రజా ప్రయోజత పథకాలైనా అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన,పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవటం వలన మన కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఉంటాయి అన్నారు.నాణేల నాన్యత,మన్నిక మరియు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్,బ్యాంకింగ్ బ్యాంకులలో అందించేటటువంటి సేవలపై అవగాహన కలిగించేందుకు, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాలలో, పనిచేస్తున్నారు,ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైనటువంటి లింకులను ఓపెన్ చేయొద్దు అన్నారు,ఓటీపీలను ఎవరితో చెప్పకూడదని తెలిపినారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మన్నె క్రిష్ణ జోడు లక్ష్మణ్,పంచాయితి కార్యదర్శి వెంకటరాములు,గ్రామ పెద్దలు కొంపల్లి రవి,బెస్తా లోకేష్, మదుకర్, దర్గయ్య,ఎల్లయ్య,పొచయ్య,నారాయణ పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్మికులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం మున్సిపల్ కార్మికులు పాలాభిషేకం చేశారు.కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ఈ.పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ లు, అలాగే వేతనం ఇచ్చారని, అందరికీ సమాన పనికి సమాన ఇచ్చారని సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనర్సు జిల్లా కార్యదర్శి మహబూబ్, ప్రభాకర్,మాట్లాడుతూ వారం రోజుల క్రితమే, చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి స్పందించి సుమారు నాలుగు సంవత్సరాల నుంచి బకాయిపడ్డ ఇపిఎఫ్, ఇఎస్ఐ లు, అందరికీ మూడు నెలల జీతం ఇవ్వడం జరిగింది. అలాగే పాత కొత్త తేడా లేకుండా అందరికీ సమాన వేతనం చేశారని. మున్సిపల్ కార్మికుల తరపున చైర్ పర్సన్ కు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, కాట్రియాల ప్రభు, దీపక్, దీవెనమ్మ, శివ, రాజవ్వ, భూలక్ష్మి, ఎల్లవ్వ, లక్ష్మి సుమారు 400 మంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుర్తింపు లేని మార్కెటింగ్ కంపెనీల పట్ల జాగ్రత్త వహించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడవద్దని,అప్రమత్తతే ఆయుధమని, సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ మంగళవారం వెల్లడించారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని, జిల్లా ఎస్పీ తెలిపినారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని, హెచ్చరించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల కామారెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంత మందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారన్నారు. ఇలాంటి స్కీంలలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.

మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు.ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలిపారు. తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.



## జీడీకే.2ఏ గని ఆవరణలో గుండెపోటుపై అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు అడిషనల్ సీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజు గుండెపోటు-అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్‌జీ-1 ఏరియా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.పద్మ జీడీకే.2ఏ గనిలో ఉద్యోగులందరికీ వివరిస్తూ, గుండెపోటు వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి.. గుండెపోటు వచ్చేముందు లక్షణాలు గురించి వివరించారు.అలాగే గుండెపోటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.గుండెపోటు అనుమానంగా అనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా గుండెపోటు బారినపడకుండా ఉండవచ్చన్నారు.నివారణ-నియంత్రణకు సంబంధించిన వివిధ మార్గాలను సూచించారు.ఎస్ఓఎం ఎస్‌కే అల్లావుద్దీన్ సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, జీడీకే.2ఏ సెక్షన్ ఆఫీసర్ ఎండీ సల్మాన్ ఖాన్, ఈఈ ఎం.తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ (డబ్ల్యుఓ)గణేష్, వెంకన్న,పిట్ సెక్రటరీ,ఏఐటీయూసీ, ఎగ్జిక్యూటివ్స్, సూపర్వైజర్స్, అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ ప్రాక్టికల్ పరీక్షలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో అసిస్టెంట్ చైన్‌మెన్, హెడ్ చైన్‌మెన్, మున్షి, ఆఫీస్ అటెండెంట్ ప్రమోషన్స్‌కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు.ఈ పరీక్షలను కమిటీ మెంబర్స్ యస్.ఓ.టు జియం గోపాల్‌సింగ్, పర్సనల్ (డిజియం) కిరణ్‌బాబు, ఏరియా సర్వే అధికారి లక్ష్మీరాజు సమక్షంలో చేపట్టారు.పరీక్షలను అసిస్టెంట్ చైన్‌మెన్ 2 పోస్టులు, హెడ్ చైన్‌మెన్-1 పోస్టు, మున్షి-1 పోస్టు, ఆఫీస్ అటెండెంట్-1 పోస్టులకు (పాక్టికల్,రాత పరీక్షలు నిర్వహించారు.ప్రమోషన్స్‌కు సంబంధించిన (పాక్టికల్ పరీక్షలు అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శంకంగా నిర్వహించామని అధికారులు తెలిపారు.

## ఆటో యూనియన్ కార్యవర్గ ఎంపిక

ఎల్లారెడ్డిపేట, జనవరి 21, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం జరిగాయి. గౌరవ అధ్యక్షులు కట్టెల బాలయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రేండ్ల దేవయ్య, కోశాధికారిగా బాధ దేవానందం, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ పర్శరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా హనుమ రవీందర్, ఉషి సునీల్, ఎస్.కె నవాబ్, తుపాకుల ప్రవీణ్, పెరుమాండ్ల సతీష్, రామిండ్ల దేవానందం, ఆరేటి రాజశేఖర్, సల్ల సాయి రెడ్డి, జెల్ల శ్రీనివాస్, బత్తుల దేవరాజ్, గోగురి వేణు, బి. రమేష్, కుమ్మరి పర్శరాములు, గాదం బాల నర్సయ్య, గన్నగోని దేవరాజులను ఆటో యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని భోగ శ్రీనివాస్ అన్నారు.



# 16 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు..

### ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేషన్..చనిపోయిన (ఎన్‌సీడబ్ల్యుఏ) ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందిలో 11 మంది పురుషులు, 6గురు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ చేతులమీదుగా అందించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ జీఎం లలిత్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణి సీ అండ్ ఏండీ ఎన్.బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్‌కు దరఖాస్తు చేసున్నవారు వెంటనే ఆన్‌ఫిట్ అవటం..ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరితగతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్‌జీ-1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు.అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు.జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని



కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్‌సింగ్, డిజియం (పర్సనల్) మేనేజర్ కిరణ్ బాబు, సిఏంఒఏఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఎజియం ఐఇడి అంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి అంజనేయప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, జీఎం ఆఫీస్ ప్రతినిధి రాజు, సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేయాలి...

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

ఎల్లారెడ్డిపేట, జనవరి 21, (జనంసాక్షి) : వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలందరికి అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, వైద్య చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డా. రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం వైద్య సిబ్బందికి మీటింగ్ నిర్వహించి అన్ని కేంద్ర ఆరోగ్య కార్యక్రమాల గురించి సెంటర్‌ల వారిగా వైద్య సిబ్బందితో రివ్యూ చేసి అన్ని ప్రోగామ్‌లను టార్గెట్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రజితతో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ వేణు గోపాల్, మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుమ్, రాజేందర్, డిపివో, డిడిఎం కార్తీక్, పిహెచ్‌ఎసన్ రజిని, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రైవింగ్, షీటీమ్, సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి...

### ఎస్ఐ రామాకాంత్

ఎల్లారెడ్డిపేట, జనవరి 21, (జనంసాక్షి) : విద్యార్థులు డ్రైవింగ్, షీటీమ్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కలిగి ఉండి తమ ఇండ్లలో కుటుంబ సభ్యులకు కూడా వివరించాలని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రామాకాంత్ విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులకు పలు అంశాలపై ఖాకి కిడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ రామాకాంత్ విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. మైనర్ యువతి, యువకులు వాహనాలు నడుపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాత నడుపాలన్నారు. సెల్ ఫోన్‌లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, బాగ చదువుకొని కుటుంబ సభ్యుల ఆశయాలను కాపాడాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగినప్పుడు 1930కు టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. విద్యార్థినిలు ఏవైన సమస్యలు ఉంటే షీ టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్ కుమార్, సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సహాయం..

**గోదావరిఖని, జనంసాక్షి :** ముస్లిం ఆడబిడ్డ వివాహానికి వ్యాల్ల హరీష్‌రెడ్డి ఇంటి పెద్ద దిక్కు అయి తన ఫౌండేషన్ ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ స్థానిక వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా యువతి వివాహానికి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను జాహిద్ పాషా, ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్యక్షులు షేక్ హాజీ అలీ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ బాను మాట్లాడుతూ యువతికి తండ్రీ చనిపోయారని, తల్లి పక్షవాతంతో బాధ పడుతున్నారని, ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్, మునవర్, వంశీ క్రిష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్, మొయిన్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి) : మండలంలోని సింగారం గ్రామంలో సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజురైన చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు పంపిణి చేశారు. గనగోని శ్రీజకు 37,500 రూపాయల చెక్కు మంజూరు కాగా వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు చెక్కు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ పథకం క్రింద ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందిన వారికి వైద్య ఖర్చులు అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గఫర్, షేక్ మహబూబ్, గోనె నాగరాజు, గొల్లపల్లి మల్లేశం, యూత్ నాయకులు షేక్ యూసుఫ్, మహిళా అధ్యక్షురాలు జాగిరి మేఘన, బొమ్మడి సరిత పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం ఎంపిక



ఎల్లారెడ్డిపేట, జనవరి 21, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మంగళవారం ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ మండల కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా సోమారపు శరవిందు, ఉపాధ్యాక్షులుగా బొడ్డు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా బక్కి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీర్నపల్లి ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షునిగా గద్దరాశి భగవంతంను, ఉపాధ్యక్షులుగా భుజంగం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం నరేష్‌ను ఏకగీ్రవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎంఎస్‌పి జిల్లా నాయకులు కానాపురం లక్ష్మణ్ మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంలో భాగంగా జనవరి 24న మందకృష్ణ సిరిసిల్లకు వస్తున్న సందర్భంగా రాజన్నసిరిసిల్ల జిల్లా లోని అన్ని మండలాల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అధ్యక్షులు, కార్యదర్శులు, డప్పు కళాకారులు, కవులు జిల్లా వ్యాప్తంగా డప్పులు భుజాన వేసుకొని వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, రాజన్నసిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, కో కన్వీనర్లు సపుల భేష్ కుమార్ మాదిగ, నేరేళ్ల శ్రీనివాస్ మాదిగ, దొబ్బల ఆనంద్ మాదిగ, కళాకారుల ఉపాధ్యక్షులు పసుల దుర్గయ్య, సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళిలు, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి...

### జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

ఎల్లారెడ్డిపేట, జనవరి 21, (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ పరిపాలన సభలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేర బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ ఇది నిరంతరం ప్రక్రియ అని అన్నారు. పేద ప్రజల



కోసం ఈ 4 పథకాలను తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గ్రామస్తుల పక్షాన ధన్యవాదలు తెలపుతున్నామని అన్నారు. రైతు మాఫీ కింద 400 మంది రైతులు రుణ మాఫీ పొందడం జరిగిందని, మూడు కోట్ల 60లక్షల రూపాయల వరకు ఈ గ్రామానికి రూణమాఫీ వర్తించిందని ఎఇవో శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్,గ్రామ కార్యదర్శి జాఫర్ నాయకులు, మహేందర్, నిమ్మ నారాయణరెడ్డి, దొమ్మాటి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాలూర మండలంలో గ్రామసభలు



**బోధన్, జనవరి 21 ( జనంసాక్షి ) :** సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామంలో మంగళవారం రైతు వేదిక వద్ద ప్రజా పాలన గ్రామసభ విజయవంతమయింది. ప్రజా ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు నాలుగు పథకాల సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక గురించి మరియు కొత్తగా రానివారు గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్కరూ దరఖాస్తులు అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దాసరి అంతయ్య, సాలూర మండల వ్యవసాయ అధికారి శ్వేత, సాలూర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ రమాకాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి ఉమా, అంగన్వాడి టీచర్ సిహెచ్ చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది నరేష్, గ్రామంలో ఉన్న పెద్దలు గోగినేని నరేంద్ర బాబు, మల్లవరపు సుందర్ రాజు, మాదినేని దేవదానయ్య, వైట్ల శ్రీనివాసరావు, బెల్లంకొండ ఆరోగ్య రాజు, షేక్ మజార్ అలీ, సిర్వేసి అశోక్, పులి అంజి, జోజయ్య, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చొప్పదండి ,జనవరి 21 (జనం సాక్షి)** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం లో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల ప్రత్యేక అధికార, ఎంపీడీవో, తహసిల్దార్, ఏఈఓలు పాల్గొన్నారు.

# విజయసాయి ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ భద్రత ఉత్సవాలు



**బోధన్, జనవరి 21 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ భద్రత ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులకు 18 సంవత్సరములు దాటిన తర్వాత మాత్రమే టూ వీలర్స్ కానీ ఫోర్ వీలర్ కానీ నడిపే విధంగా చట్టం ఉందని చట్ట పరిధిలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని దానిని ఉల్లంఘిస్తే మీ మీద మరియు మీ తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒకసారి కేసు నమోదు చేసిన తర్వాత విద్యార్థులకు భవిష్యత్తులో వచ్చేటువంటి ఇబ్బందులను ఆయన సభాముఖంగా తెలియజేశారు. బోధన్ ఎంవిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మనకు ట్రాఫిక్ ఎవర్నెస్ అనేది జీవితంలో ఒక భాగం అని ప్రతినిత్యం అప్రమత్తతగా ఉండాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టులు టూవీలర్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ పాదచారులుగా నడిచేటప్పుడు అప్రమత్తతతో ఉండటానికి కావలసిన జాగ్రత్తలను పాటించాలన్నారు. బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ, మీ తల్లిదండ్రులను మీరు ఇబ్బంది పెట్టి వెహికల్స్ తీసుకొని వారికి మనసు బాధపడేటట్టు చేయవద్దని ఇప్పటివరకు ఎవరికైతే వెహికిల్స్ మీద వస్తున్నారు వారు రేపటి నుంచి వేరే ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆయన విద్యార్థులను కోరారు. ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ, ముఖ్యంగా పదో తరగతి పిల్లలకు రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు పిల్లవాడు బయలుదేరటానికి స్కూలు సమయము కంటే కనీసం 20 నుంచి 25 నిమిషాలు ముందు వచ్చేటట్లుగా ప్లాన్ చేసుకోవాలని దాని వలన ఏ రకమైన ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. అనంతరం అతిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఒక ప్రతిజ్ఞను కూడా చేయించారు.

# జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చేరుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండవ రోజు డిగ్రీ,పీజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో వక్తలు గంప నాగేశ్వరరావు,ప్రదీప్,శ్రీపాదరావు, బాలలత,వేణుకళ్యాణ్ లు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి సిద్ధపడాలని కష్టాలతోనే ప్రతి ఒక్కరి జీవితం ప్రారంభమవుతుందని ఆ కష్టాలను తొలగించుకోవడానికి గల మార్గాలను అన్వేషించుకోవాలని,నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే వ్యక్తులు విజయ అవకాశాలను పొందుతారని దానికి సరైన ప్రణాళిక,క్రమశిక్షణ మార్గదర్శకత్వం అవసరమని విద్యార్థులకు సూచించారు.విద్యా విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు చిలువేరి మారుతిని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు అభినందించారు.తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎస్పీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు సూచించారు, ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే నార్కోటెక్స్ డిపార్ట్మెంట్ ను సంప్రదించాలని తప్పుడు మార్గంలో వెళ్లే వారికి చట్ట ప్రకారం శిక్షలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్, లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్,ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లయన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి,క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, సాందీపని విద్యా సంస్థల డైరెక్టర్లు హరిస్మర్ రెడ్డి,బాలాజీ సదాశివరెడ్డి, సత్యనారాయణ, నవీన్,లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** వివిధ రకాల వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అలీమ్ కో వారిచే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.స్థానిక కేవిఎస్ గార్డెన్ లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం అలీం కో హైదరాబాద్, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి 572 మంది కామారెడ్డి నియోజక వర్గంలోని దివ్యాంగులు హాజరైనారు. ఇందులో ఎంపికచేయబడిన వారికి అలీం కో వారు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఇట్టి శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. అర్హత కలిగిన వారికి ఉపకరణాలు అందించాలని తెలిపారు. అనంతరం భేటీ బాచావో, భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్ సంతకం చేశారు.అనంతరం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ.ప్రమీల, దోమకొండ, కామారెడ్డి సి.డి. పి. ఒ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 12 జిపిల్లో గ్రామసభల నిర్వహణ



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో 12 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఇట్టి గ్రామసభ లో ప్రభుత్వం చేపడుతున్నటువంటి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ఈ నాలుగు స్కీములకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను గ్రామసభలలో చదివి వినిపించడం జరిగింది. కాకర్లపల్లి గ్రామపంచాయతీలో మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, ఆర్డిఓ సురేష్, ఎంపీడీవో ఎంపీవో శశికళ, ఎమ్మార్వో, ఏడిఏ, ఏపీవో,ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో నాలుగు స్కీములకు సంబంధించి అర్హత కలిగి ఉండి జాబితాలో లేని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దీంతో పలువురు ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన అప్లికేషన్ 405, ఇందిరమ్మ ఇండ్లు 495, రేషన్ కార్డులు 498, రైతు భరోసా 28 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

**పిట్లం,జనవరి21,(జనం సాక్షి)** మండల కేంద్రంలో గల కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంను మంగళవారంనాడు కామారెడ్డి జిల్లా డిసిహెచ్ఎస్ అధికారిని విజయలక్ష్మి తనిఖీ నిర్వహించారు.అలాగే మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిహెచ్సి 30 పడకల ఆసుపత్రి నిర్మాణపు పనులను కూడా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగానే ఈరోజు జుక్కల్ నియోజకవర్గం లోని పలు మండలాల ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ నిర్వహించడం జరిగిందని,అలాగే ఆసుపత్రులకు సంబంధించి కొన్ని సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కమ్మర్పల్లి 21జనవరి (జనంసాక్షి)** మండల కేంద్రానికి చెందిన ఉబిడి హన్మంత్ అనారోగ్య సమస్యతో మరణించడానే విషయం తెలిసి వారి నిరుపేద కుటుంబానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఐదువేల ఆర్థిక సహాయాన్ని చేశారు. మంగళవారం రోజున ఈ ఆర్థిక సహాయాన్ని కమ్మర్పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య కాంగ్రెస్ నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్,బుచ్చి మల్లయ్య,అజ్మీద్ పాషా, నాగరాజు,ప్రదీప్ కిషన్ గౌడ్ మారయ్య,శేఖర్ అందజేశారు.

# ఆర్‌యుపిపిటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ (జనంసాక్షి) :**

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ క్యాలెండర్‌ను డిఈఓ కరీంనగర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ భాషా పండితులు పిల్లలకు ఉచ్చారణ దోషాలు లేకుండా భాషను నేర్పించాలని అది వారికి మంచి బతుకును చూపిస్తుందని అన్నారు. పిల్లలతో ఎక్కువగా మాట్లాడించాలని, విద్యార్థులు భావవ్యక్తీకరణతో మాట్లాడే విధంగా భాషా పండితులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు నెరువట్ల చైతన్య గారు మాట్లాడుతూ భాషా పండితుల సమస్యలను




డిఇఓ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేవూరి కరుణాకర్ శ్రీనివాస జియ్యంగార్ ,విలాసాగరం రవీందర్ గారు. సునీత ప్రయాకర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించి తగిన సూచనలు చేసిన ఏవో



**ముత్తారం జనవరి 21 (జనంసాక్షి)** మండలంలోని ముత్తారం, ఓడేడు గ్రామాలలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి అనుష సందర్శించి రైతులకు తగిన సలహా సూచనలు అందించారు.రైతులు పండిస్తున్న పంట దశలైన వరి నారుమడి నాటువేసిన పొలంలో మొగి పురుగు ఆశించినట్టు గమనించడం జరిగింది.నారుమడిలో ఆశిస్తే, పిలక దశలో ఆశిస్తే మొకలు ఎండి చనిపోతాయి, అంకురం నుంచి చిరు పొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటికి వస్తాయి. ఆలస్యంగా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ ఉంటే ఈ పురుగు రావడానికి అనుకూలం ఉంటుందని తెలిపారు. వరి పంట పొలంలో వచ్చే ఇటువంటి రోగాలకు నారు తీసే 7 రోజుల ముందు 2 గుంటల నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గులికలను చల్లి నీటిని ఆ మడిలోనే ఇంకెలా చేయాలి. ముదురు నాటు నాటేటప్పుడు నారు కొనలను తుంచి వేయాలని, నాట్లు వేసిన 10 నుంచి 15 రోజుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.4జీ గుళికలు 4 కిలోలు చల్లుకోవాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్‌పీ 400 గ్రాములు ఎకరాకు లేదా ప్రొఫెనఫోస్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారీ చేసుకోవాలని తెలుగు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మనిషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జనవరి 21 (జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు నిరంతర ప్రక్రియగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నిర్వహించిన సభలకు ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 30 వార్డులలో ఇందిరమ్మ అర్హత జాబితాలో ప్లాట్ ఉన్నవారు 2507, ప్లాట్ లేని వారు 2421,రేషన్ కార్డ్స్ 646 వచ్చాయని ఈ రోజు 18 వార్డులలో కొత్త రేషన్ కార్డ్స్ 471 , సభ్యుల నమోదు 354 , ఇందిరమ్మ ఇండ్లు 488, మొత్తం 1313. దరఖాస్తులు వచ్చాయని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే వార్డు సభలో ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇండ్లు కొత్తగా నమోదు, రేషన్ కార్డు లేనివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చుని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ అయాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనజర్ జి. రాజి రెడ్డి , సూపర్ వైజర్స్ నరేష్ , శ్రీధర్ , ప్రదీప్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, వాణి , భాస్కర్ , వార్డ్ ఆఫీసర్స్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఏ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు



**చొప్పదండి ,జనవరి 21 (జనం సాక్షి) :**ఆర్టిఏ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో చొప్పదండిలోని నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథి ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగలుగుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన విద్యార్థిని విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎం వి ఐ రవి కుమార్, ఏ ఎం విఐ హరిత, రిటైర్డ్ డిటిఓ జైపాల్ ( ట్రైనింగ్ ) ఆర్టీవో అధికారులు, వాహనదారులు, మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడం కోసమే గ్రామసభలు

### ప్రజాపాలన దరఖాస్తులు ఎక్కడ పాయె

### బీజేపీ మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్



**సైదాపూర్ జనవరి 21( జనం సాక్షి) :** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరుతో ఇందిరమ్మ ఇండ్లకు మరియు రేషన్ కార్డుల కొరకు, కొత్త పెన్షన్ కోసం, రైతు భరోసా, భూమిలేని నిరుపేద కుటుంబాలకు 12000 ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు తీసుకోవడం జరిగింది.అప్పటినుండి ఎదురు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగిలింది. ప్రజా పాలన ఇచ్చిన దరఖాస్తులు ఎక్కడ పోయినవి. మళ్లీ ప్రజలను గ్రామసభల పేరుతో మళ్ళీ దరఖాస్తులు చేసుకోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తపరుచుతున్నారు. భూమి లేని నిరుపేదలకు ఇందిరా ఆత్మీయ భరోసా ఇస్తానని చెప్పి కేవలం ఈజీఎస్ లేబర్ కార్డు ఉన్న వారికే పరిమితం చేయడంతో భూమిలేని జాబ్ కార్డు లేని చాలామంది నిరుపేదలు ప్రభుత్వ భరోసాను అందుకోలేక ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఒక మాట వచ్చిన తర్వాత ఇంకో మాటలా ఉంది. ఇప్పటికైనా అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లు, భూమిలేని నిరుపేదలకు అందరికీ ఇందిర ఆత్మీయ బరోసా ప్రభుత్వ అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ

### పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**తంగళ్ళపల్లి జనవరి 21 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హులకు గుర్తింపు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలో గ్రామ, వార్డుసభలు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు శ్రీకారం చుట్టిందని అన్నారు. దానిలో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించగా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేటలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పరిశీలించారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం జిల్లాలోని ఆయా గ్రామాలలో అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని వివరించారు.



అందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయాని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ ఇందిర మహిళ కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదుకు అవకాశం రాష్ట్రప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని ఎంపిక పారదర్శకంగా చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :**అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు.మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ 1వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేసేందుకు అర్హుల ఎంపికలో ఏలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే సంక్షేమ పథకాల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వార్డు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకుని వారు ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు, హౌసింగ్ ఏఈ, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ నియామకం

**గంభీరావుపేట జనవరి 21 (జనంసాక్షి) :** మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు నరేష్, ఉపాధ్యక్షులుగా జోగు జగన్, ఇరిగి సందీప్, అక్కి మహిపాల్, కార్య దర్శులుగా ఇరిగి పర్శ రాములు, గద్దల గణేష్, సంయుక్త కార్యదర్శులుగా గుండెల్లి కళ్యాణ్, పంగా బాలరాజు, ప్రచార కార్యదర్శిగా కుడెల్లి భరత్ కుమార్ లను నియమించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఆర్ పి ఎస్, ఎలాగందుల భిక్షపతి, ఎం ఎస్ పి, ధ్యక్షులు కనపురం లక్ష్మన్, జిల్లా నాయకులు మంగలి చంద్రమౌళి, ఇరిగి బాను, ఎర్రోళ్ల శంకర్ నాయకులు, అన్ని గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అక్రమాలకు తావులేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్



**తంగళ్ళపల్లి జనవరి 21(జనం సాక్షి) :** సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పై నిన్నటి రోజు కొందరు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో చేసిన తప్పుడు వాక్యాలను తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ పత్రికా సమావేశం నిర్వహించి ఖండించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు పేరుతో బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా దోచుకుంటే చూస్తూ ఊరుకోవాలా అంటూ ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ఈ ప్రజా పాలనలో ఎండగడుతున్నామని అన్నారు. వారు చేసిన తప్పులను ఎత్తుచూపుతుంటే బిఆర్ఎస్ నాయకులకు సహించడం లేదని కబ్జాల వ్యవహారం బట్టబయలు చేస్తే ఒక్కో నాయకుడికి భయం పట్టుకుందని పేర్కొన్నారు. కేటీఆర్ నాయకత్వంలో ఆయన అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేశారని వీటివల్ల నిజమైన రైతులు మోసపోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరోసారి కేకే మహేందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, లింగాల భూపతి, గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు, రాజేశ్వరరావు, మిరాల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్ ,శ్యామ్,లింగారెడ్డి భరత్,తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్ల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎంపీ



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎంపీకి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు . అనంతరం ఎంపీ వంశీకృష్ణను ఆలయ ఈవో రాజ్ కుమార్, ఆలయ అర్చకులు రుద్ర బట్ల జయంత్ శర్మ లు శాలువాతో సన్మానించారు. ఎంపీ వెంట మాజీ ఎంపిటిసి ఊట్ల గోపాల్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అర్హులకు పథకాలు అందించడం కోసమే గ్రామ సభల నిర్వహణ

### మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :** అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసమే గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని నాగారం ,సిద్ది పల్లె ,పెంచికలపేట గ్రామాల్లో నాలుగు పథకాలపై గ్రామ సభలను నిర్వహించారు. అలాగే వివిధ గ్రామాల్లో నాగారంలో 15 సిద్ది పల్లెలో 8 పెంచికలపేటలో 10 వివిధ పథకాలకు దరఖాస్తుల చేసుకున్నారు. అలాగే నాగారంలో 265 సిద్ది పల్లెలో 75 పెంచికల పేటలో 267 మంది గతంలో ఇందిరామ గృహాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ గ్రామ



సభలో మండల తహసిల్దార్ వాసంతి ,ఎంపీడీవో జీ లలిత, ఎస్సై కొట్టే ప్రసాద్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఎంపీ ఓ కాట భాస్కర్, ఆర్‌ఐ స్రవంతి ఏపీవో లావణ్య ,ఐకెపి ఏపిఎం శైలజ శాంతి, నాగారం పంచాయతీ కార్యదర్శి అల్లి రామ్మోహన్, సిద్దిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జంజర్ల అమల, పెంచికలపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ములుమూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో మూడేళ్ల జైలు

### 200 రూపాయల జరిమానా



**ముస్తాబాద్ జనవరి 21( జనం సాక్షి) :** దొంగతనం కేసులో మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 200/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తేదీ 4-05-2024 ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడిలో పెద్దమ్మతల్లి యొక్క పుస్తె మట్టెలు దొంగతనం జరిగాయి.ఈ మేరకు తేదీ 5 మే 2024న గ్రామ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు గాడిచర్ల రామచంద్రం ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగాఅప్పటి ఎస్సై శేఖర్ రెడ్డి దర్యాప్తు చేసి దొంగతనం చేసిన వేములవాడ మండలం ఫాజిల్ నగర్ గ్రామంకి చెందిన శివరాత్రి సంపత్ ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ప్రస్తుత ఎస్సై గణేష్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్.ఐ. రవీందర్ నాయుడు ,కోర్టు కానిస్టేబుల్ ఆదేపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగాకేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 200/- రూపాయల జరిమానా విధించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## జగదాంబ తండాలో గ్రామసభ



**గంభీరావుపేట జనవరి 21 (జనం సాక్షి):** గంభీరావుపేట మండలంలోని మండల జగదాంబ తండా, గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో, మంగళవారం రోజు గ్రామసభ నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల ఎమ్మార్వో భూపతి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి , డైరెక్టర్ భూక్య విఠల్ , మరియు పాక్స్ డైరెక్టర్ రాగుల అంజి రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి పాల్గొన్నారు, ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగదాంబ తండా గ్రామంలో గ్రామ సభ ముఖ్య ఉద్దేశం జనవరి 26, రోజున రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీలకు సంవత్సరానికి 12,000, భరోసా పతకాలపై ప్రజలకు వచ్చే అనుమానాలను నివృత్తి చేశారు. ఇట్టి పథకాలు అర్హులైన వారికి కులగణన సర్వే ఆధారంగా, దక్కనున్నాయని పేర్కొన్నారు. మరియు అర్హులు అయి ఉండి కూడా పథకాలు రానివారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గ్రామ పంచాయతీ ఆఫీసులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందని చెప్పారు , ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఏరియా జనరల్ మేనేజర్ వెంకటయ్య

### వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్షా సమావేశము



**యైటింక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య డివిజన్ అధికారులకు సూచించారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని కన్వెన్షన్ హాల్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డా. ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు నిర్వహించడం జరుగుతుందని, ముందుగా జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము ఆనంతరం పాఠశాల విధ్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో వీకేపీ ఏజెంట్ ఏ.నెహ్రూ, ఎస్ఓటుజిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం (వర్క్‌షాప్) ఎర్రన్న, డీజీఎం (ఐఈడీ) ఎస్డీఎం హుస్సెనీ, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డిజిఎం (స్టోర్స్) సుజన్ మెహ్రా, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఎస్ఇ పర్సోజ్ పండరీనాథ్, మేనేజర్ ఏంవిటిసి మురళీకృష్ణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు మూడు మోబైఫోన్లు అప్పగించిన సీఐ

యైటీంక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) : గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8వ కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తుల ఇటీవల పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను మంగళవారం బాధితులకి అందజేసినట్లు సీఐ ఎన్. ప్రసాద్ రావు తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం ఆకారపు సతీష్ రెడ్డి తన మొబైల్ ఫోన్ రెడ్మీ-ఎ2 ను, కాగా పులి అరుణ తన మొబైల్ ఫోన్ శ్యాంసంగ్‌గెలాక్సీ ఎఫ్-15 నాలుగు నెలల క్రితం పోగొట్టుకున్నారని, టీ.రాజు తన మొబైల్ ఫోన్ వీవో-58 ను రెండు నెలల క్రితం పోగొట్టుకున్నట్లు తెలిపారు. బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని వారికి మంగళవారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐ అర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు.. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని సీఐ కోరారు. మొబైల్ ఫోన్స్ ట్రేస్ చేసి బాధితులకి అప్పగించడంలో కీలక పాత్ర పోషించిన పీసీ కాల్వ సాయిశివని సీఐ అభినందిచారు.






## ఆర్జీ-2 ఏరియాలో క్వార్టర్ కౌన్సిలింగ్

**యైటీంక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 డివిజన్‌లో ఏఎల్‌పీ, ఓసీపీ-2, ఆర్జీ-3 కార్యాలయ సిబ్బందికి మంగళవారం క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్స్ కౌన్సిలింగుకు ముఖ్యఅతిధిగా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు హాజరై కౌన్సిలింగు ప్రారంభించి మాట్లాడారు. ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ అఫ్ క్వార్టర్స్ ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో 969 క్వార్టర్స్‌కుగాను 136 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 56మంది హాజరై, 44మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్వార్టర్స్ కౌన్సిలింగు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతున్న సుల్తానాబాద్ సహకార బ్యాంక్

### 86 లక్షలతో నిర్మాణం




సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న సుల్తానాబాద్ సహకార బ్యాంకు పనులు వేగంగా పూర్తవుతున్నాయి.దాదాపు 86 లక్షలతో నిర్మాణం చేస్తున్న సుల్తానాబాద్ సహకార బ్యాంక్ నిర్మాణం స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో నిర్మాణం జరుగుతుంది. పూసల రోడ్డులో అద్దె భవనంలో కొనసాగుతున్న సహకార బ్యాంకును పూర్తిస్థాయిలో సొంత భవనంలోకి మార్చడానికి చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్థలం కొనుగోలు మొదలుకొని నిర్మాణం వరకు దగ్గరుండి పనులు చేయించడం చకాచకా జరిగిపోతున్నాయి. ఈనెల 24న ప్రారంభించడానికి సిద్ధమైన, సంబంధిత నాయకులు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఈనెల 31న సహకార బ్యాంకు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. సహకార బ్యాంక్ నిర్మాణంతో రైతులకు సేవలు మరింత అందుబాటులోకి రానున్నట్లు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, కొండూరి రవీందర్రావు, సహకారంతో సహకార బ్యాంకు పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు.



## ఆర్యవైశ్య సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు నలమాచు ప్రభాకర్

**యైటీంక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) :** ఆర్యవైశ్య సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నలమాచు ప్రభాకర్ అన్నారు. మంగళవారం కాలనీలోని సత్యసాయి బాబా దేవాలయంలో పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నలమాచు ప్రభాకర్‌ని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే రామగుండం ఆర్జీ-2 డివిజన్ జీఎం కార్యాలయంలో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కొలిపాక సరిత శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేయాలని ఆర్యవైశ్యులను కోరారు. అలాగే కాలనిలో అమ్మవారి గుడి నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. కులబాంధవులంతా ఒకే తాటిపై కలిసి ఉండాలన్నారు. 8వ కాలని పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కులబాంధవులు వెనిశెట్టి నటరాజు, తమ్మిశెట్టి చంద్రప్రకాష్, అల్లంకి లచ్చయ్య, చిట్టుమల్ల కిషోర్, యాద వెంకటరమణ, తాటిపెల్లి దేవయ్య, సంకీస సతీష్, మోదీ శ్రీనివాస్, కేశెట్టి శ్రీరాములు, కోలేటి బాపన్న, రావికంటి గుండయ్య, సత్యనారాయణ, బండ అశోక్, సత్యసాయి ఆలయ కన్వీనర్ నూక రమేష్, రావికంటి నవీన్, గజవాడ అశోక్, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతన కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్



**యైటీంక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) :** పోతన కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం పోతన కాలనీలో గతంలో టీబీజీకెఎస్ సంఘం చేసిన ప్రతిపాదన మేరకు నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తికావస్తున్న దశలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బృందం నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. మిగిలిన పనులను పూర్తి చేసి వచ్చే నెల నుండి మంచి ముహూర్తాలు ఉన్నందున కార్మిక కుటుంబాలు శుభకార్యాలు జరుపుకోవడానికి అందుబాటులోకి తేవాలని యాజమాన్యాన్ని కోరారు. అదే విధంగా ఆదనంగా ఆరు గెస్ట్ బెడ్ రూమ్స్, టాయిలెట్స్ నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బేతి చంద్రయ్య నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దపెల్లికి మందకృష్ణ మాదిగ రాక. విజయవంతం చేయండి

### రాష్ట్రనాయకులు గుండ థామస్ మాదిగ పిలుపు

**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** నేడు పెద్దపల్లి లో జరిగే ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు, జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థా మస్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నామని ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని



డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు జాప్యం అవుతున్న నేపథ్యంలో నేడు పెద్దపల్లిలో జరిగే సమావేశంలో మాదిగల సన్నాహక కార్యక్రమాల విధి విధానాలను మందకృష్ణ మాదిగ స్పష్టం చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి ఏడున హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో మాదిగలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణను మాలలు అడ్డుకోవడం సమంజసం కాదని, స్పష్టం చేశారు. ఎంతమంది అడ్డుకున్న ఏబిసిడి వర్గీకరణ ఆగదని గుండ థా మస్ మాదిగ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు మాస్కులు పంపిణీ



**యైటీంక్లయిన్ కాలని జనవరి 21 (జనంసాక్షి) :** హెచ్ఎమ్‌పివి వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న సందర్భంగా ఈవీఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైరస్ పై అవగాహన కల్పించి మాస్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చేతులు ప్రతిరోజు 20 సెకన్లపాటు శుభ్రంగా సబ్బుతో చేతులు కడుకోవాలని సూచించారు. ముఖ్యంగా 15 సంవత్సరలోపు పిల్లలకు ఈ వైరస్ బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు మాడిపెల్లి సాగర్, బాదె రాజలింగం, శేఖర్, టీచర్లు వాణీ, రవీంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ప్రజా పాలన గ్రామ, వార్డు సభలలో భాగంగా మంగళవారం మార్కండేయ కాలనీ, గాంధీనగర్ కాలనీలలో జరిగిన గ్రామ సభలో అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేనివారు నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర పేర్లు కుటుంబ సభ్యులు సైతం నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో పేర్లు రానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా అధికారులు పర్యవేక్షణలో, ఇందిరమ్మ కమిటీ పర్యవేక్షణలో ఎంపిక జరుగుతుందని ఎవరు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానంటే నమ్మి మోసపోయి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు ఆధ్వర్యంలో, పెద్దపెల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పది ఏళ్లలో పనులు చేయని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిలోపే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి లబ్ధిదారులకు అందజేస్తున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీగా దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కె డి సి సి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ లు చింతల సునీత, రాజు, అనుమాల అరుణ, బాబురావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుల పోశం, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అంతటి లక్ష్మణ్, మేర్గు జ్యోతి,కిరణ్, గోరె, అధికారులు తిరుపతమ్మ, అరుణ్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ పరామర్శ



ఎలిగేడు,జనవరి 21(జనంసాక్షి) : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిన్నమ్మ కళావతి ఆరోగ్యంతో ఎలిగేడులో మృతి చెందడంతో మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఎలిగేడు మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం

**పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మండలం లోనిగొల్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బండారి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల అబ్ది దార్ల పేర్లు రాని అనర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దన్నాయక్ దామోదర్ రావు , చిలుక సతీష్, కల్లేపల్లిజాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి రమేష్, పన్నాల రాములు, సంపత్ రావు, సందీప్, రాజు, రాజీ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు ఎంపీడీవో దివ్యదర్శనరావు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు**



**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని గట్టుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు తో పాటు , ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి యొక్క నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు మాట్లాడుతూ అర్హులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని బాధపడవద్దు అని తిరిగి దరఖాస్తు చేసుకుంటే అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, ఎంపీ ఓ సమ్మిరెడ్డి తో పాటు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ నాయకుల డిమాండ్**





**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవు నూరి సతీష్, మునిసిపల్ అధ్యక్షులు ముఖేష్ ఒక ప్రకటనలో సూచించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నిజమైన అట్టడుగు వర్గాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడం అధికారుల ప్రజాప్రతినిధుల ధర్మమని, ఎలాంటి అవకతవకతలకు పాల్పడకుండా నిర్ణయంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని డిమాండ్ చేశారు. లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితాను పరిశీలన చేసి, ఒకవేళ అవకతవకతలకు పాల్పడితే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అట్టడుగు బడుగు బలహీన వర్గాల కు చెందాలని సూచించారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే స్వాగతించి అధికారులను ప్రజాప్రతినిధులను ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేస్తామని సూచించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

# రెండవ వార్డ్ లో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు

**మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు**

**సుల్తానాబాద్,జనవరి 21(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున సుల్తానాబాద్ మున్సిపాలిటీ రెండవ వార్డ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి , రాజమల్లు సుల్తానాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ కిషోర్ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ రెండవ వార్డు పరిధిలోని ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హత ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాఇతర సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, వినోద్,అధికారులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

